తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

06 జూన్2024

సంపుటి : 02

సంచిక :3

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# ఎన్డీయే నేతగా మోడీ

# ఏకగ్రీవ ఎన్నిక

- మోడీ నాయకత్వంపై విశ్వాసం ప్రకటించిన నేతలు
- ఎన్డీఏ పక్ష నేతల మూకుమ్మడి మద్దతు
- రాష్ట్రపతిని కలిసి లేఖ అందచేయనున్న నేతలు
- 8న ప్రధానిగా మోడీ మరోమారు ప్రమాణం



తరంగాలు-న్యూఢిల్లీ,

ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్

-మిగతా 2 లో



## 17వ లోక్‌సభ రద్దు

–ప్రకటన విడుదల చేసిన రాష్ట్రపతి భవన్

న్యూఢిల్లీ,

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫారసు చేసింది. ఆ వెంటనే మోదీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలను రాష్ట్రపతిని కలిసి నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకూ ఆపద్ధర్మ

-మిగతా 2 లో



## రాహుల్ ఏ సీటును వదులుకుంటారు ?

- ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇదే చర్చ
- రాయబరేలిని చెల్లికోసం వదులుకుంటారని టాక్

తరంగాలు-న్యూఢిల్లీ,

రెండుచోట్ల గెలిచిన రాహుల్ గాంధీ ఏ స్థానం వదులుకుంటారన్నది చర్చగా మారింది. వయనాడ్, రాయబరేలి నుంచి గెలిచిన రాహుల్ ఈ రెంటిలో ఏదో ఒకస్థానం నుంచి రాజీనామా చేయాల్సిందే. ఈ క్రమంలో యాన రాయబరేలికి రాజీనామా చేసి, చెల్లి ప్రియాంకను ఇక్కడ గెలిపించాలని చూస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మెరుగైన పనితీరు

-మిగతా 2 లో



## మోడీకి పలు దేశాధినేతల శుభాకాంక్షలు

- ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ఇటలీ ప్రధాని
- నేపాల్, శ్రీలంక, భూటాన్ నేతల శుభాకాంక్షలు

తరంగాలు-న్యూఢిల్లీ,

లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించి మూడో సారి మోదీ ప్రధాని పీఠం ఎక్కేందుకు సిద్ధమైన సందర్భంగా మోదీకి వివిధ దేశాల అధినేతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఎక్స్ వేదికగా

-మిగతా 2 లో

## ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం



- అది ఉగాది పచ్చడి లాంటిదని భావిస్తున్నాం
- గతంలో 3 సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు 8చోట్ల గెలిపించారు
- గెలుపోటములకు పిసిసి చీఫ్‌గా బాధ్యత పూర్తిగా తనదే
- బిజెపికి బిఆర్ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది
- ఉమ్మడి ఎపి సమస్యలను చర్చలతో పరిష్కరించుకుంటాం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

తరంగాలు-హైదరాబాద్,

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ఇది తమకు ఉగాది పచ్చడి లాంటిదని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్మలెంట్ ఎన్నికల్లో తమ మీద విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు

-మిగతా 2 లో



## శ్రీలంకను వణికిస్తున్న భారీ వర్షాలు..

–ఒక్కరోజే 10మంది మృతి

రతన్‌పూర్,

శ్రీలంకను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి దేశమంతా అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా దేశంలోని పలు ప్రాంతాలు నీటమునగగా.. బలమైన ఈదురుగాలులకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి.

-మిగతా 2 లో



## నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్

- నా గురించి మాట్లాడే ముందు జాగ్రత్త
- మీడియా సమావేశంలో ఎంపి రఘునందన్ ఘాటు విమర్శలు

తరంగాలు-హైదరాబాద్,

పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని సమాజానికి తెలుసు అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు విమర్శలు చేశారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ..

-మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసును సుమోటోగా స్వీకరణ

- పలువురికి నోటీసులు జారీ

తరంగాలు- హైదరాబాద్,

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకుంది. న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలని తెలిపింది. మీడియాలో వచ్చిన వివిధ కథనాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. దానిపై విచారణ చేపట్టింది. ఫోన్

-మిగతా 2 లో



తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

(మొదటి తరువాయి)

తదితరులు హాజరయ్యారు. మోడీ సారథ్యంలో పదేళ్ళుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదాపు 6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోడీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయిం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు. కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకునేందుకు ఎన్డీయే ప్రతినిధి బృందం సిద్ధమవుతోంది. రాత్రి 7.30 గంటలకు రాష్ట్రపతిని కలుసుకోనున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయ నుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు.

# ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం

(మొదటి తరువాయి)

తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సంతోషాన్నిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే, సోనియా దిశానిర్దేశంతో మంచి ఫలితాలు సాధించామని స్పష్టం చేశారు. వంద రోజుల పాలను ప్రజలు ఆదరించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మా ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను మెచ్చుకుని ప్రజలు ఓటేశారని వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి. 2019లో మూడు ఎంపీ సీట్లు ఇస్తే 2024లో ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. బీజేపీ గెలిచిన 8 సీట్లలో బీఆర్ఎస్ 7 చోట్లలో డిపాజిట్లు కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మబలిదానం చేసుకుని బీజేపీని గెలిపించారన్నారు. జేపీని గెలిపించడానికి కేసీఆర్ బలహీనమైన అభ్యర్థులను పెట్టారంటూ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో హరీష్ రావు బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి మళ్లించారన్నారు. కేసీఆర్, హరీష్ కలిసి మెదక్ లో బీజేపీని గెలిపించారని తెలిపారు. వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారని తెలిపారు. 37 శాతం ఓట్లున్న బీఆర్ఎస్‌కు 16 శాతానికి చేరిందన్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులును రాహుల్ గాంధీ ఏకం చేశారని చెప్పారు సీఎం రేవంత్. మోదీ వ్యతిరేక విధానాలను రాహుల్ ప్రజలకు వివరించారు. అలాగే తెలంగాణలో వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో కోరామని.. 8 మంది తమ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. వందరోజుల పాలన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 41 శాతం ఓట్లు వచ్చాయన్నారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయి. కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మేం భావిస్తున్నాం. 8 మంది ఎంపీలను గెలిపించి ఆశీర్వదించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మాకు 3 సీట్లు వస్తే.. ఇప్పుడు ఆ సంఖ్య 8కి చేరింది. భారాస ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఆ 7 సీట్లలో భాజపాను గెలిపించి అవయవదానం చేశారు. భారాస నుంచి బలహీన అభ్యర్థులను పెట్టి భాజపా నేతల గెలుపు కోసం కేసీఆర్ కృషి చేశారు. మెదక్‌లో కాషాయ పార్టీ విజయానికి హరీశ్‌రావు సహకారం అందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే ప్రజల తీర్పును గౌరవించి ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదన్నారు. ఎన్‌డిఎ మిత్రపక్షాలు మోదీని రాజీనామా కోరాలన్నారు. మోదీ హుందాగా రాజీనామా చేసి ప్రధానిగా తప్పుకుంటే బాగుంటుదని తెలిపారు. రాజకీయ విలువలు చెప్పడానికే మోదీ కానీ వాటిని పాటించరని విమర్శించారు. రాముడి పేరుతో ఓట్లు అడిగితే దేవుడే గుణపాఠం చెప్పాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డి, ఇండియా కూటమికి సమానంగా ఫలితాలు వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి . మోదీ గ్యారెంటీ పేరుతో వెళ్తే జనం తిప్పికొట్టారని చెప్పారు. మోదీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు చెప్పారన్నారు. ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివని చెప్పారు. ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా శిరసావహిస్తామని అన్నారు. గెలుపు, ఓటమి అన్నిటికీ పీసీసీ చీఫ్ గా, సీఎంగా తనదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. తమకు ఎవరితో ఎలాంటి భేషాజాలు చెప్పిన సీఎం రేవంత్... రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా

కొట్లాడుతామన్నారు. ఏపీ ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎపిలో చంద్రబాబు ప్రమాణానికి ఆహ్వానిస్తే వెళతామన్నారు. అలాగే ఇప్పుడు హైదరాబాద్ పూర్తిగా తెలంగాణ రాజధాని అని, మిగతా సమస్యలప ఇకముందు కలిసి చర్చించుకుంటామని అన్నారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్., కడియం శ్రీహరి, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ ఏ సీటును వదులుకుంటారు ?

(మొదటి తరువాయి)

కనబరిచిన కాంగ్రెస్.. అనేక చోట్ల అధికార భాజపాకు గట్టిపోటీ ఇచ్చింది. అగ్రనేత రాహుల్ గాంధీ.. వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల నుంచి 3లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆయన ఏదో ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కుటుంబ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి పరిమితమవుతారా? లేక ఆపన్నహస్తం అందించిన వయనాడ్ నుంచే కొనసాగుతారా?అనే విషయంపై ఆసక్తి నెలకొంది. వయనాడ్ లోక్‌సభ స్థానం పరిధిలోని మూడు జిల్లాల్లో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో వయనాడ్ జిల్లాలో రెండు ఎస్టీ రిజర్వ్‌డ్ కాగా మలప్పురంలో ఒకటి ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా కూడా ఎక్కువే. కోజికోడ్ జిల్లాలో క్రైస్తవ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పంటలకు మద్దతు ధర, పంట నష్టం, గిరిజనుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఇక్కడ బలంగా ఉండటంతోపాటు.. జాతీయ స్థాయిలో విపక్ష కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రాహుల్ అయ్యే అవకాశాలున్నాయంటూ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేశాయి. చేసిన అభివృద్ధి, స్థానిక సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడం వంటివి ప్రస్తావించిన కాంగ్రెస్.. కల్పెట్టాలో ఏప్రిల్ 3న రాహుల్ నిర్వహించిన రోడ్ షో ద్వారా దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించింది. గతంలో మిత్రపక్షంగా ఉన్న ఐయూఎంఎల్ జెండాలను ప్రదర్శించడం ఇబ్బందికరంగా మారడంతో.. ఈసారి పార్టీ జెండాలను పక్కనపెట్టి రంగు రంగుల బెలూన్లను ప్రదర్శించి వివాదం లేకుండా చూసుకోవడం వంటివి కలిసొచ్చిన అంశంగా విశ్లేషకులు చెబుతున్నారు. భాజపా, వామపక్ష పార్టీ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. సీపీఐ నుంచి అన్నీరాజా, భాజపా నుంచి ఆ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ పోటీలో కొనసాగారు. ఈ నియోజకవర్గం గురించి పట్టించుకోవడం లేదని రాహుల్ గాంధీపై ప్రత్యర్థులు విమర్శలు చేశారు. ఒకవేళ ఉత్తరాది నుంచి పోటీచేసి గెలిస్తే ఆయన రాయ్‌బరేలీకి వెళ్లిపోతారని కాషాయ పార్టీ ప్రచారం చేసింది. అయినప్పటికీ.. వయనాడ్ నుంచి రెండోసారి 3.64లక్షలకుపైగా ఓట్ల మెజార్టీతో రాహుల్ విజయం సాధించారు. రాయ్‌బరేలీ గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు కంచుకోటగా కొనసాగుతోంది. 1951 నుంచి ఈ నియోజకవర్గంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఫిరోజ్ గాంధీ, సోనియాగాంధీ వంటి అగ్రనేతలు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సోనియా గాంధీ ఇటీవల రాజ్యసభకు ఎన్నిక కావడంతో బరిలో దిగిన రాహుల్.. భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. రాహుల్ రాయ్‌బరేలీని వదులుకుంటే అక్కడ నుంచి ప్రియాంకాగాంధీ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్

(మొదటి తరువాయి)

సొంత జిల్లాల్లో ఎమ్మెల్సీ, ఎంపీ గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి పొంకణాలు కొడుతున్నారని, నేను ఎవరి దయాదాక్షణ్యాల మీద గెలవలేదన్నారు. మల్కాజ్ గిరి సీటు ఎంతకు అమ్ముకున్నావు రేవంత్ రెడ్డి చెప్పాలని రఘునందన్ రావు అన్నారు. సిట్టింగ్ సీటు మల్కాజ్ గిరి ఓడిపోతే మాట్లాడని రేవంత్ రెడ్డి కి మెదక్ గురించి ఎందుకు..? అని, హరీష్ రావు నాకు మద్దతు ఇచ్చారనీ తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో నీళ్ల మంత్రిగా ఉన్న హరీష్ రావును ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేకపోయావు..? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా..'ఒక్క పోలీస్ కూడా రేవంత్ రెడ్డి మాటలు వినడం లేదు. రేవంత్ రెడ్డి ప్రియ మిత్రుడు హరీష్ రావును సిద్దిపేటలో ఓడించేది బీజేపీనే. రఘునందన్ రావు జై తెలంగాణ అని రోడ్డు ఎక్కినోడు, ఉద్యమంలో పాల్గొన్నాడు. రఘునందన్ రావుపై మాట్లాడేటప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. ఎనిమిది చోట్ల విజయం సాధించిన కాంగ్రెస్ కు బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బదిలీ అయ్యిందా. హరీష్ రావు నాకు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలి. నీలం మధు హరీష్ రావు శిష్యుడు కాదా..? నీలం మధును బలిపశువును చేసింది రేవంత్ రెడ్డి కాదా..? నీలం మధును హరీష్ రావు, రేవంత్ రెడ్డి కలిసి బకరాను చేశారు అని ఆయన అన్నారు.

# 17వ లోక్‌సభ రద్దు

(మొదటి తరువాయి)

ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభను రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది. జూన్ 5వ తేదీ 2024న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్-క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను' అని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ రద్దు కావడంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. షెడ్యూల్ ప్రకారం 17వ లోక్‌సభ గడువు జూన్ 16వ తేదీతో ముగియాల్సి ఉంది.

# మోడీకి పలు దేశాధినేతల శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)


మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. భారత్, ఇటలీ మధ్య స్నేహ బంధాన్ని బలోపేతం చేయడానికి, రెండు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం పరస్పర సహకారం దిశగా కలిసి పనిచేయాలని మెలోనీ పేర్కొన్నారు. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, భూటాన్‌తో పాటు పలువురు దేశాల అధినేతలు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో సాధించిన ప్రగతి, శ్రేయస్సుపై భారత ప్రజలు నమ్మకాన్ని చూపించారని శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘె ఎక్స్ వేదికగా తెలిపారు. భారత్‌తో భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు శ్రీలంక ఎదురు చూస్తోందని ట్వీట్ చేశారు. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించినందుకు ప్రధాని మోదీకి మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు అభినందనలు తెలిపారు. భారత్ మాల్దీవుల మధ్య స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఎదరుచేస్తున్నా.. అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.నేపాల్ పీఎం కమల్ దహల్ ప్రచండ మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎక్స్ వేదికగా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. నేపాల్ పీఎంతో పాటు భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్‌గే కూడా మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. చారిత్రాత్మకంగా మూడో సారి విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. మారిషస్ ప్రధాని ప్రవింద కుమార్ కూడా మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నేతృత్వంలో భారత్ విశేష పురోగతి సాధిస్తూనే ఉంటుందని అన్నారు.

# శ్రీలంకను వణికిస్తున్న భారీ వర్షాలు..

(మొదటి తరువాయి)

దేశ రాజధాని కొలొంబోలో 7 జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయి. దీంతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఒక్క రోజే 15మంది మృత్యువాత పడ్డారు. రతన్ పూర్ జిల్లాలో వరదల కారణంగా ఆరుగురు మృతి చెందగా..కొండచరియలు విరగడంతో మరో ముగ్గురు దుర్మరణం చెందారు. విపరీతమైన ఈదురుగాలులకు చెట్లు విరిగిపడడంతో ఒక్కరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా, వరదల ధాటికి మరో 15మందికి పైగా గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.దేశ రాజధాని కొలొంబోతోపాటు రతన్ పూర్ ప్రాంతాల్లో సుమారు 300 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఈ వరదల ధాటికి 4వేలకు పైగా ఇళ్లు పాక్షికంగా దెబ్బతినగా.. 100కుపైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదే విధంగా రోడ్లు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పలు చోట్ల స్తంభాలు సైతం నేలమట్టం కావడంతో ముందస్తుగా అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేకంగా పడవలతో కూడిన శ్రీలంక సైన్యం బృందాన్ని పంపించి సహాయక చర్యలు చేపట్టింది. ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. కాగా, వర్షాలు పడే ప్రాంతాల్లో ఇప్పటికే అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసును సుమోటోగా స్వీకరణ



(మొదటి తరువాయి)

ట్యాపింగ్ కేసుపై పూర్తి వివరాలతో నాలుగు రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని.. చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3 తేదీకి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బిగ్ టీవీలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తులతో పాటు రాజకీయ నేతలు, వ్యాపారస్థుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు బిగ్ టీవీలో వరుస కథనాలు ప్రసారమయ్యాయి.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం రేపింది. ప్రణీత్ రావు, ప్రభాకర్, భుజంగరావు, రాధాకిషన్ రావులు ఇచ్చిన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. 2018 నుంచి రాష్ట్రంలో అందరు అధికారులు, నేతల ఫోన్లను ట్యాప్ చేసిన డేటాను.. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మాయం చేశారు. హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేసి.. నాలాల్లో పడేసినట్లు చెప్పారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుకంతా ఉన్నది గులాబీ బాసేనన్న నిజాన్ని బట్టబయలు చేశారు.

# నైతిక విజయం ఇండియా కూటమిదే

- దేశంలో పడిపోయిన మోడీ గ్రాఫ్
-చంద్రబాబు, నితీష్ కుమార్ లు ఇద్దరూ మోడీ బాధితులే
-ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలి
- సిపీఎం కు ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు
-విలేకరుల సమావేశంలో జూలకంటి




**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**

దేశవ్యాప్తంగా మోడీ గ్రాఫ్ పడిపోయిందని, నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో గతంలో బిజెపి మోడీ ప్రభుత్వానికి 303 సీట్లు ఉండవని ప్రస్తుతం 240 సీట్లకు పరిమితమైందని చెప్పారు. 63 సీట్లు బిజెపి కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. రాముని పేరుతో అయోధ్యలో ఎన్నికలకు వెళితే అదే నియోజకవర్గంలో బిజెపి ఓడిపోవలసి వచ్చిందని చెప్పారు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 29 స్థానాలు గతంలో కంటే బిజెపికి తగ్గిపోయాయని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఇండియాకుటమికి ప్రజలు ఆదరించారని గతంలో కంటే ప్రస్తుతం మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం, మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని విపక్షాలకు తీవ్ర ఇబ్బందులు గురిచేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ సరిగా పనిచేయలేదని విపక్షాలు చేసిన ఫిర్యాదులపై స్పందించినట్లయితే ఇండియా కుటమికి మరిన్ని సీట్లు పెరిగేవివని తెలిపారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు చంద్రబాబు నితీష్ కుమార్ కీలకంగా మారారని, వీరు కూడా గతంలో మోడీ బాధితులేనని అనివార్యంగా, గత్యంతరం లేక మోడీకి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, దేశ భవిష్యత్తు కాపాడేందుకు లౌకికవాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ఇరువురు ఇండియా కూటమికి మద్దతు ఇస్తే బాగుంటుందని చెప్పారు. తెలంగాణలో బీజేపీ ఎన్నో ప్రయత్నాలు చేసిందని బిఆర్ఎస్ ఓట్లు బిజెపి క్రాస్ అయ్యాయని దాని ఫలితంగా ఎనిమిది స్థానాలు గెలుచుకుందన్నారు. దక్షిణ భారతదేశంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి అత్యధిక మెజార్టీ లభించి అగ్రస్థానంలో నిలిచారని చెప్పారు గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భువనగిరి పార్లమెంట్లో సిపిఎం ఒంటరిగా పోటీ చేసిందని, డబ్బులు ఖర్చు పెట్టకుండా పేద ప్రజల ఆదరభిమానులతో 28,730 సాధించుకోవడం జహంగీర్ నైతికంగా విజయం సాధించినట్లు చెప్పారు. సిపిఎం కు ఓటు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, వినోద్ నాయక్,రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు వాడపల్లి రమేష్, ముత్యాల లక్ష్మీ నారాయణ, కోటిరెడ్డి, డబ్బికార్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేశారు .. మరిచారు




**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ,కృష్ణ మానసా కాలనీలో నాలుగు రోజుల క్రితం ప్రభుత్వ నియమ నిభందనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న చైతన్య స్కూల్ కు సంబంధించిన దంపుని డీఈఓ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు సీజ్ చేసి మర్చిపోయిన సంగతిని సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్ రాజు, చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్ రాజు, ఉప్పతల్ల మహేష్ లు మరొకసారి ప్లకార్డులతో గుర్తు చేశారు, ఆ పాఠ్యపుస్తకాలు చైతన్య స్కూల్ వి, కాకపోతే పేద విద్యార్థులకు ఉచితంగా పంచాలని, సీజ్ చేసిన పుస్తకాలు చైతన్య స్కూల్ అని నిరూపిస్తే ఈ సంవత్సరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులందరికీ ఉచితంగా విద్యని అందిస్తారా అని చైతన్య స్కూల్ యాజమాన్యానికి చాలెంజ్ చేశారు, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నటువంటి చైతన్య స్కూల్ ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు, చైతన్య స్కూల్ ని సీజ్ చేసేంతవరకు ఈ ఉద్యమం ఆగదని తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న మహబూబాబాద్ పోలీసులు



**కురవి తరంగాలు న్యూస్**

పెంచుకున్న అమ్మను కోల్పోయిన మానస అనే బాలిక విషయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ స్పందించి మానవత్వం చాటుకున్నారు. కురవి లో బుధవారం సంప్రదాయబద్ధంగా మానస చేత శశిరేఖ దశదినకర్మ ను నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో సుమారు 150 మందికి మాంసాహార భోజనాన్ని ఏర్పాటు చేసారు. అడిషనల్ ఎస్పీ చెన్నయ్య,డిఎస్పి తిరుపతిరావు, సిఐ సారయ్య, కురవి ఎస్సై గోపి, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ వచ్చే శశిరేఖ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## ఆత్మకూరు గడ్డ కాంగ్రెసు అడ్డ


-తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

మంగళవారం రోజు వెలువడిన పార్లమెంట్ ఫలితాలల్లో భాగంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో 690 ఓట్లు ఆధిక్యం ఇచ్చి మరోసారి ఆత్మకూరు అంటే కాంగ్రెసు గడ్డ అని నిరూపించిన ఆత్మకూరు ప్రజలకు అనునిత్యం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడుతున్న బూత్ ఇంచార్జ్ లకు, ఏజెంట్లకు,ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెసు, సీనియర్ కాంగ్రెస్ నేతలకు,మహిళ కాంగ్రెస్ నాయకులకు,అనుబంధ సంఘాల నాయకులకు,కాంగ్రెస్ పార్టీ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ అన్నారు.అదే విధంగా రాబోయే ఎన్నికల్లో కూడా మీరు ఇలాగే కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది అని తెలియజేస్తున్నాను అని అన్నారు.

## హమాలి నూతన కమిటీ ఏర్పాటు



**తరంగాలు /నర్సింహులపేట**

మండలంలోని నర్సింహాపురం బంజరలో గ్రామ హమాలి నూతన కమిటీ ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హమాలి నూతన కమిటీ అధ్యక్షుడుగా కట్ల పాపారావు, ఉపాధ్యక్షులు మారపంగు వీరన్న, ప్రధాన కార్యదర్శిగా కట్ల అశోక్ మరియు 20 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఈర్యా నాయక్ మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

-హత్యా రాజకీయాల సంస్కృతి మంచిది కాదు
-ఈర్యా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన మాజీ మంత్రి పువ్వాడ.
-పార్టీ అండగా ఉంటుంది అని భరోసాను ఇచ్చిన పువ్వాడ.



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రఘునాథపాలెం**

ఈర్యా నాయక్ ను కాంగ్రెస్ గుండలే దాడి చేసి చంపారని, ఇప్పటి వరకు మృతికి కారకులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో నిన్న కాంగ్రెస్ గుండాల దాడి లో మరణించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తేజావత్ ఈర్య నాయక్ కుటుంబాన్ని పువ్వాడ అజయ్ కుమార్ కలిసి ఓదార్చారు.ఈర్య అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచిన ఈర్యా మృతదేహాన్ని పరిశీలించి నివాళులు అర్పించారు.ఈ తరహాలో ప్రత్యక్ష దాడులకు దిగుతూ హత్యా రాజకీయాలకు ఆద్యంపోసే సంస్కృతి మంచిది కాదని హితవు పలికారు. మీరే చంపి మీరే కేసులు పెడతారా.. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధిపై దృష్టి పెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా, బెదిరింపులు,కక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టారని ఆరోపించారు. ఈర్యా కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుంది అని ధర్యం కల్పించారు. మాజీ డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు పగడాల నాగరాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరు నాయక్,కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కూరాకుల వలరాజు, జ్యోతి రెడ్డి, పసుమర్తి రాంమోహన్, మాజి సుడ చైర్మన్ బచ్చు విజయ్,గ్రామ మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్,కుమార్,నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, రుద్రగాని ఉపేందర్ ,తోట వీరభద్రం ,ముక్కల రాజేష్, బిక్కసాని జశ్వంత్, కొత్త వేంకటేశ్వర రావు ,మోతారపు సుధాకర్, రవి నాయక్, షకీన, ఉస్మాన్, వాంకుడోత్ సురేష్, మోహనరావు, కాంపాటి రవి, దేవభక్తుని కిషోర్ బాబు, తోట వీరభద్రం, తౌసీఫ్, ఫిరోజ్, అశోక్ ,రామాంజినేయులు, అబ్బాస్, వెంకట్, రవి, రాములు, రాజు, సూర్యా, సంధ్యా, లాలు, లాల్ సింగ్, సైదా, నాగు, లక్ష్మణ్, వెంకన్న, రాందాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపుతో పరకాల లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**తరంగాలు /పరకాల:**

వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిచిన డాక్టర్ కడియం కావ్య గెలుపు పట్ల పరకాల ప్రధాన మెయిన్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రంగులతో సంబరాలు చేసుకోవడం జరిగింది. కావ్య గెలుపునకు కృషి చేసినటువంటి వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జిగా పనిచేసి ఎంతో ఓర్పుతో ప్రజలను సమావేశాల ద్వారా కృతజ్ఞత భావంతో ఓటర్లను కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని చాటి చెప్పినటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరకాల శాసనసభ్యుడు



రేవూరి ప్రకాష్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నామని, అంతేగాక అత్యధిక మెజార్టీ ఇచ్చిన పరకాల నియోజకవర్గ ప్రజలకు మరియు పరకాల అన్ని మండల , పరకాల పట్టణ ప్రాంత వాసులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గూడెల్లి సదన్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, నాయకులు చెరుపెల్లి మొగిలి, సుర సతీష్, ఒంటేరు రవికుమార్, మడికొండ సంపత్, బొచ్చు జితేందర్, బొచ్చు రవి, జూపాక కిషన్, మంద రవి, బొచ్చు రవికుమార్, ఏకు సుధాకర్, బొచ్చు సంపత్ లు సంబరాలు చేసుకోవడం జరిగింది.

## పిజి పిఎస్ సి గ్రూప్ – 1 ప్రిలిమినరీ పరీక్షకు బయోమెట్రిక్ పై శిక్షణా కార్యక్రమం

**మహబూబాబాద్ -తరంగాలు న్యూస్**

జూన్ 9 న నిర్వహించనున్న టి జి పి ఎస్ సి గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షకు బుదవారం పట్టణంలోని ఎన్.ఆర్.ఆర్. గవర్నేమేంట్ కళాశాల నందు చీఫ్ సూపరింటెన్డెంట్లు మరియు బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 12 సెంటర్లకు సంబందించిన చీఫ్ సూపరింటెన్డెంట్లు 34 మంది బయోమెట్రిక్ ఇన్విజిలెటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస రావు పి.పి.టి ద్వారా సీటింగ్ ప్లాన్,విధులు,టైమింగ్ వివరాలను తెలియజేశారు. ఈ



సందర్భంగా అడిషనల్ ఎస్.పి.చెన్నయ్య బయోమెట్రిక్ ప్రాముఖ్యత, బయోమెట్రిక్ హాజరు ఏవిధంగా తీసుకోవాలి తగిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బయోమెట్రిక్ అధికారులు సి.ఐ.సత్యనారాయణ, ఎస్.ఐ దిలీప్ పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించాలి...





**-జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించిన...**
**-వైద్య- ఆరోగ్యశాఖ అధికారి బి. కళావతి బాయి**

**తరంగాలు-మహబూబాబాద్**

బుధవారం మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి బి. కళావతి భాయి మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని ఎన్ సి డి క్లినిక్ ను తనిఖీ చేయడం జరిగింది. సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్ లను రికార్డు లను పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. డాక్టర్ సతీష్ ను ప్రతిరోజు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆదేశించడం జరిగింది. పాలియేటివ్ కేర్ యూనిట్ నుసందర్శించి వయసు మళ్ళిన వారి ఆరోగ్య విషయమై ఆరా తీసి వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. డాక్టర్ అనిత మరియు సిబ్బందిని, రిజిస్టర్లు రికార్డులను పరిశీలించి మరింత మెరుగైన సేవలు అందించడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఆలన వాహనము ద్వారా ప్రతిరోజు జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉన్న వయసు మళ్ళిన లేవలేని, మంచం పైనే ఉండే ప్రజలుకు ఇవ్వాల్సిన అన్ని రకాల సేవలు, మందులు, ఫిజియోథెరపీ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని సిబ్బందికి వివరించారు. కావలసినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, ఆరోగ్య విద్యా బోధకులు, గీత, ఎన్ సి డి,జిల్లా కోఆర్డినేటర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఊరికి సేవా చేయాలా లేక ఊరి వేసుకొని చావాల

**-గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**-సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్**



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మాకు తెలిసిన మేము నేర్చుకున్న వైద్య విజ్ఞానాన్ని గ్రామ ప్రజలకు మా వంతుగా వైద్య సేవలు అందిస్తున్న తరుణంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నుంచి ప్రత్యేక బృందం గ్రామీణ వైద్యులను తనిఖీల పేరిట నకిలీ వైద్యులు అని ముద్ర వేసి కేసులు పెడుతున్న పరిస్థితి నేడు రాష్ట్రం మొత్తం జరుగుతున్న విషయం . ఈ దాడులను మా మండల గ్రామీణ వైద్యుల సంఘం తరుపున ఖండిస్తున్నామని అన్నారు . మేము ఊరిలో ఉండి వైద్య సేవలు అందించాల లేక మా భార్య పిల్లలతో కలిసి ఉరి వేసుకోవాల అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు దామోదర రాజనర్సింహా , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసన సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామీణ వైద్యులపై జరుగుతున్న తనిఖీలు వెంటనే నిలుపుదల చేయాలని , గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండగా వుండాలని విజ్ఞప్తి చేశారు . మా సమస్యలపై స్పందించి వెంటనే గ్రామీణ వైద్యులపై దాడులను ఆపే విదంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని లేని పక్షంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు .

## ఉపాధి హామీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం





**-మొక్కలు నాటిన మండల ఎంపిడిఓ నిరంజన్ వలీ**

**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో బుధవారం రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని తిమ్మాపూరం మరియు ఆత్మకూరు గ్రామ పంచాయతీల పరిధిలో తిమ్మాపూరం నుండి ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి వెళ్ళు మెయిన్ రోడ్డుకు ఇరువైపులా మరియు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గల వేంకటేశ్వర నీటి కుంట దగ్గర స్థానిక గ్రామ పంచాయతీలు మరియు మండల ఉపాధిహామీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షణకు తమవంతుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. కూలీలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి ఎండీ నిరంజన్ వలీ, మండల పరిషత్ అధికారిని జులూరు పద్మావతి,అదనపు కార్యక్రమాధికారి బోడిగే రమేష్ గౌడ్, సాంకేతిక సహాయకులు దంతూరి శ్రీశైలం గౌడ్, జమాండ్ల యాదిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉక్కుర్తి రమేష్, తుమ్మల ఆనంద్ కుమార్,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు నోముల రవిందర్ రెడ్డి, వెల్మకన్నే సత్యనారాయణ, ఎంపీడీఓ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్,తవిటీ రాజు,గోవర్ధన్ తదితరులతోపాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బత్తినీ ఉప్పలయ్య గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జన్మదినోత్సవం సందర్భంగా వారికి హృదయపూర్వక జన్మ దినోత్సవ శుభాకాంక్షలు. యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన ఐలయ్య చదువుకునే వయసులోనే రాజకీయాల పట్ల ఆకర్షితుడై పేద ప్రజల కోసం అనేక యువజన సంఘాల సేవలలో పాల్గొంటూ ,పాల సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై పాడి రైతులకు సేవలు చేయటం , తన సామాజిక సేవలను సమీప గ్రామాలకు విస్తరింపచేస్తూ క్రమేణా ఆలేరు నియోజకవర్గం అన్ని మండలాలకు బీర్ల ఫౌండేషన్ ద్వారా సేవలను ప్రతి ఇంటికి అందిస్తూ నియోజక వర్గ ప్రజలకు అండగా నిలబడ్డ ప్రజా నాయకుడు ఐలన్నను ఆలేరు ప్రజలు ఆశీర్వదించి ఆలేరు ఎమ్మెల్యేగా గెలిపించడం శుభసూచకం, వారి ద్వారా మరిన్ని సేవలు రాష్ట్రానికి విస్తరింపచేసేందుకు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ వారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి మంత్రి పదవి దక్కాలని కోరుకుంటూ ఆలేరు ఆశాజ్యోతి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రజా ఆశీర్వాదంతో భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు పొందాలని, వారు ఇలాంటి జన్మ దినోత్సవ వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నానని ఆత్మకూరు(ఎం)మండల బీర్ల ఫౌండేషన్ ఇంచార్జి బత్తినీ ఉప్పలయ్య గౌడ్ తెలిపారు.


## తెలుగు తల్లి విగ్రహానికి ఉన్న ముసుగు తొలగింపు ఎప్పుడో



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కానీ మండల కేంద్రంలోని రాయిగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు తిమ్మాపూరం ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు నోచుకోలేదు. దశాబ్ది ఉత్సవాలలో నైన తెలంగాణ తల్లికి కప్పిన ముసుగు తొలగించవలసి ఉన్నను ప్రజాప్రతినిధులకు,నాయకులకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఈ రోడ్డు మీద ప్రయాణిస్తున్న ప్రయాణికులు,ప్రజలు తెలంగాణ తల్లి విగ్రహనికీ ఉన్న ముసుగు తొలగించాలని కోరుకుంటున్నారు.పదిసంవత్సరాలు పూర్తైనను తెలంగాణ తల్లికి తొడిగిన ముసుగు తొలగింపుకు మోక్షం లేనట్లేనా మండల ప్రజలు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు తప్పవు

**-ఎస్సై వెంకటప్పయ్య**



**పినపాక/తరంగాలు**
వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులతో పాటు భారీ జరీమాణాలు తప్పవని ఈ బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య తెలియజేశారు. బుధవారం పినపాక మండలం గొట్టేళ్ల వద్ద సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల యొక్క లైసెన్స్, వాహన ధ్రువపత్రాలను పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహన దారులకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దిలీప్, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

## పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గా భవాని ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే



**పినపాక/తరంగాలు**
ఫీవర్ సర్వే కార్యక్రమంలో భాగంగా ఉప్పాక సబ్ సెంటర్ పరిధిలో గల సీతారామపురం గ్రామం లో డాక్టర్ దుర్గా భవాని ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో సుమారుగా 33 మంది కి టెస్టులు నిర్వహించి వారికీ ఎటువంటి ఫీవర్ కేసులు లేవని డాక్టర్ దుర్గా భవాని నిర్ధారించారు. వారందరికీ ఓ ఆర్ ఎస్ మరియు జనరల్ మెడిసిన్ ఇచ్చి తగు జాగ్రత్తలు సూచించారు... ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మీ దుర్గా భవాని , మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ రామరాజు, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

**- ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**



**పినపాక/తరంగాలు**
ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ , ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. 23 గ్రామ పంచాయతీల పరిధిలో సెక్రటరీలు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటాలని ఆదేశించడంతో అన్ని గ్రామపంచాయతీ రెండో సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలతో కలిసి మొక్కలు నాటారు. గ్రామంలలో మొక్కలు నాటించి, పర్యా వరణ ప్రతిజ్ఞ చేయించారు. సీతారాంపురం గ్రామంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని, స్థానిక సెక్రటరీ ప్రశాంతి తో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు, అంగన్వాడి సూపర్వైజర్ లు, సెక్రటరీలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధులకి అండగా ఏ జే ఆర్ ఫౌండేషన్




**తరంగాలు ప్రతినిధి/ బ,ˇ ం వ న గి రి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన గంగదారి బిక్షపతి, ఎరుకలి ఎల్లమ్మ, పాల్వంచ మల్లమ్మ, బండారి మీనమ్మకు ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో వృద్ధులకు 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
స్థానిక మమత హాస్పిటల్ రోడ్ లోని రాయల్ గ్రాండ్ రెస్టారెంట్‌లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఒక వ్యక్తి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా తనిఖీలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రమాదకర కెమికల్స్ వాడరాదని నిర్వహకులకు సూచించారు. లోపాలను సరిదిద్దడానికి నిబంధనల ప్రకారం ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కారం, అనుమానిత ఆహార పదార్థాల నమూనాలు సేకరించి, ల్యాబ్ కు పంపించినట్లు, ల్యాబరేటరీ పరీక్షల ఫలితాలను బట్టి తగుచర్యలు చేపట్టనున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు.

## పకృతిని ప్రేమించి పర్యావరణాన్ని రక్షించుకుందాం

**-ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి...**




**తరంగాలు /సంగెం**
కుంటపల్లిగ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జడ్పీ సీఈఓ రాంరెడ్డి తో గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించి ఊర చెరువు కట్టకు మొక్కలు నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చేయి చేయి కలుపుదాం ,ప్రతి ఓక్కారం మొక్కలను నాటుదాం,పరియవరణాన్ని సంరక్షించుకుందాం అని అన్నారు. జడ్పీ సీఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ పకృతిని ప్రేమించండి, పరియవరణాన్ని రక్షించండి వంద రేట్లు తిరిగి ఈస్తుందిఅని అన్నారు. క్లీన్ గ్రీన్ విలేజే వారోతస్వాలు జూన్ 5 నుండి జూన్ 12 వరకు ప్రతి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వేస్తారు అని అన్నారు,ఎంపీడీఓ రవీందర్ గ్రామస్థులతో పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, ఎంపిఓ కొమురయ్య. ఈజీఎస్ జేఈ గణేష్ ,సెక్రెట్రీ వాజిత్ , సీఏ లు సువర్ణ, మాధవి, మాజీ సర్పంచ్ వెంకటయ్య సొసైటీ డైరెక్టర్ గోపతి రాజు, జగన్నాథ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి ,జక్క విరస్వామి, మహిళలు, గ్రామస్తులు పోల్గొన్నారు.

## ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**తరంగాలు/ సంగెం**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా తిమ్మాపూర్, పోచమ్మ తండా గ్రామలలో ప్రజ్వాల్ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొక్కలు నాటి గ్రామ ప్రజల చేత పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేపించి, ర్యాలీ తీసి, సీడ్ బాల్స్ తయారు చేసి, ఖాళీ ప్రదేశాలలో సీడ్ బాల్స్ విత్తనాలు చల్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పియూ మేనేజర్ మానస హాజరై మాట్లాడుతూ పెరుగుతున్న భూతాపం మానవాళికి శాపమని, మొక్కలు పెంచి పుడమిని రక్షించుకుందాం అన్నారు. అయేషా మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్రకృతి కీలకమైనది. భావితరాలకు మనం అందించాల్సిన గొప్పసంపద పర్యావరణ ప్రకృతి పై మనకు ఎంత హక్కు వుందో దానిని పరిరక్షించు కోవలసిన బాధ్యత అంతే వుంది. మొక్కలు నాటుదాం, సేంద్రియ ఏరువులు వాడుతాం, ప్లాస్టిక్ ని నిర్మూలిద్దాం, తద్వారా కాలుష్యం తగ్గి ప్రకృతిని, కాపాడడానికి ఎంతోకొంత దోహదం చేసిన వాళ్ళం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, రాంబాబు, సుమన్, నాగరాజు,శ్రవణ్ ,అనిల్, స్వరూప ప్రవీణ్,రాజేందర్, సంగీత, స్పెషల్ ఆఫీసర్ రోహిణి, సెక్రటరీ శ్రావణి, రమేష్ ,ఎంపిటిసి బుక్క మల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది నరేష్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కోడళ్ళ కోసం పరితపిస్తున్న పేరెంట్స్ అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు!



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
కోడళ్ళ కోసం పరితపిస్తున్న పేరెంట్స్ అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు!! కొడుకుకు ముప్పై ఏళ్ల లోపు పెళ్లి కాకుంటే ఆజన్మ బ్రహ్మ చారిగా ఉంటాడనే బెంగ తల్లి దండ్రులను పట్టి పీడిస్తుంది. ఎక్కడ చూసినా మహిళా జనాభా ఎక్కువైనా కూడా ముప్పై ఏళ్ల వరకు అమ్మాయిలు కూడా పెళ్లి ధ్యాస లేకుండా ఉద్యోగం వెలగ బెడుతుండంతో పురుషాధిక్యత సమాజంలో ఆడవాళ్ళ పెత్తనం పెరిగిపోయి "పెళ్లి కాని ప్రసాదు" లు తాళి బొట్టు పట్టుకొని అమ్మాయి కోసం వెంపర్లాడంతో ఈ తరం అమ్మాయిలు చెట్టు ఎక్కి మరి పిల్లవాడి రేజ్యాం చూసి పెదవి విరవడంతో ఒక అమ్మాయికి పదిమంది నిష్పత్తి చొప్పున పెళ్లి చూపుల పరంపర కొనసాగుతూనే ఉంది!! అబ్బాయిలు బెండకాయ ముదిరినట్టు ముదిరి పోతున్న పెళ్లి జాడ లేక విలవిల లాడి పోతున్నారు. అమ్మాయిల డిమాండ్ కన్నా ఆమెను కన్న పేరెంట్స్ కోరికలు చాంతాడు అంత ఉండడంతో పెళ్ళి కొడుకులు క్యూ కడుతున్నారు. వాడికి పర్మినెంట్ జాబు ఉండాలి ఒక ఐదెకరాల పొలం ఉండాలి హైదరాబాద్ లో కోటి రూపాయల అపార్ట్మెంట్ ఉండాలి అమ్మాయి మెళ్ళో ఇరవై ఐదు తులాల బంగారం వేయాలి పెద్ద వివాహ వేదికలో వెయ్యి మందికి భోజనం పెట్టాల అన్న డిమాండ్ ముందు ఉంచడమే కాకుండా అమ్మాయి పెళ్లి అయ్యాకా కూడా జాబ్ చేస్తే ఆ అమ్మాయి సంపాదన తల్లి దండ్రులకు చెందాలి అన్న ప్రధాన డిమాండ్లను తలవోగ్గి పెళ్లి పీటల మీదకు అమ్మాయి వచ్చే వరకు వణుకుతూ పెళ్లి పనులు చేసే మగ పెళ్లి వారి బాధలు ఏ పగ వాడికి కూడా వద్దు! ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద అమ్మాయిల కోరికలు గుర్రాలు అయి పరిగెడుతుంటే భవిష్యత్ భారతంలో వివాహ వ్యవస్థ ఉంటుందా లేక "సహజీవన వ్యవస్థ" గా మారిపోతుందా అనే భయం విద్యాధికులకు, సంప్రదాయ వాదులకు పట్టుకుంది. ఎందుకంటే కాలేజీ దాటగానే ఉద్యోగం ఆఫర్ రావడంతో ఇరవై ఐదేళ్ళకే అమ్మాయిలకు ముప్పై వేల ఉద్యోగం దొరకడం మూడేళ్లలో అది రెట్టింపు కావడంతో సొంత కారు కావాల్సిన కాస్మెటిక్స్ మాడ్రన్ దుస్తులతో కార్పోరేట్టు కల్చర్ లోకి వెళ్లి పోతున్న అమ్మాయిలు పెళ్లి ధ్యాస మరిచి రంగుల ప్రపంచంలో విహరిస్తూ ఆడింది ఆట పాడింది పాట జీవితం కొనసాగుతుంటే, పెళ్లి మీద ధ్యాస ఎందుకుంటుంది?దానికి తోడు అమ్మాయిల కొలీగ్స్ లలో ఇద్దరో ముగ్గురో డైవర్స్ కేసులు ఉంటే వాళ్ళ ప్రభావం వీళ్ళ మీద పడి, "పెళ్లి చేసుకొని వాడు చెప్పిన మాట వినే కన్నా సోలో లైఫ్ బెటర్" అనే అమ్మాయిల సైకాలజీ వల్ల పెళ్ళిళ్ళు అటు మొగవారికి ఇటు ఆడవారికి సరియైన వయసులో జరగపోవడం, దానికి తోడు అబ్బాయి "మంచి వాడా చెడ్డవాడ" అని తెలుసుకోవడానికి ఆర్నెళ్ళు సహజీవన యాత్రలు చేసి రావడంతో మోజు తీరి మరో "ఎర్నర్" కోసం వెతుకుతున్న ఈ తరం యువతుల వల్ల వివాహ వ్యవస్థ పెద్ద కుదుపునకు లోనవుతుంది. "కులం చెడ్డ సుఖం దక్కాలనే" పెద్దల మాట పెడచెవిన పెట్టి, రంగు రూపు చూసి వాడి బుట్టలో పడి రిజిష్టర్ మ్యారేజ్ చేసుకొని వాడు సకల కళా వల్లభుడు అని తెలుసుకొని అమ్మ గారి ఇంటికి చేరుకుని లబోదిబోమంటే పోయిన మృదుత్వం వస్తుందా?! ఇలా ముప్పై ఏళ్లు గడిచాకా డబ్బున్న ఏజ్ బార్ వాడు దొరికితే వాడితో నైనా సరిగా సంసారం చేస్తుందా అంటే అదీ లేదు! పిల్లలు పుడితే అందం ఎక్కడ మసి బారుతుందో అని ముప్పై ఐదేళ్ల వరకు పిల్లలు కనకుండా టాబ్లెట్లు మింగే అమ్మాయిల అతి ప్రవర్తన వల్ల మనవలు – మనవరాళ్లు కావాలనుకునే పేరెంట్స్ ఆశలు అడియాశలు అయి పోతున్నాయి. 2024 లో యువతుల "పెళ్లి సందడి" ముప్పై ఏళ్ళు దాటుతుంది. అంటే అమ్మాయిల్లో పెళ్లి ధ్యాస కన్నా సంపాదన ధ్యాస ఎక్కువగా ఉందనే విషయం తేట తెల్లమవుతుంది ! ఏ వయసులో ఆ వయసు ముచ్చట తీరాలని పెద్దలు ఊరికే అనలేదు. అది లేకే నేటి పిల్లల పెళ్ళిళ్ళు ఆలస్యం అవుతున్నాయి. ఎంత మంచి ముహూర్తం పెట్టినా కూడా పెళ్ళిళ్ళు మూడు నాళ్ళ ముచ్చటగా కావడానికి ఆడపిల్లల తండ్రులు మొదటి కారణం కాగా "పిల్లవాడు సెటిల్" కాలేదు అని అబ్బాయి ఆదాయంపై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులు రెండో కారణం! ముప్పై ఏళ్ల వరకు మహా అయితే అదా చేసుకుంటే యాభై లక్షలు ఉంటాయి కాబోలు "కోటి" ఆశలు తల్లి దండ్రులు ఉంటే ఆ కోటి వచ్చేసరికి నెత్తి మీద జుట్టు ఊడి పోతూ లేక చిక్కి శల్యమైన పోరన్నీ ఏ పిల్ల పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తుంది? ఆడపిల్లలు అందరూ మహేష్ బాబు లాంటి అబ్బాయి ఆయనలా ఆడి కారు ఉండాలని కోరుకోవడంలో తప్పులేదు కానీ అలాంటి వరుడు వేటలో ఉన్న ఎంపిక అయ్యే సరికి ఈడు పోయి అనాకారి దొరికితే వాళ్ళ ఆశలు అడి యాశలు అయి పెళ్లయిన ఏడాదికే కోర్టు మెట్లు ఎక్కుతూ డైవర్స్ ఆట మొదలు పెడుతున్నారు! ఇక పవిత్ర భారత దేశంలో ఇప్పుడు అత్తలా ఆరళ్ళ కన్నా కోడళ్ళ ఆరాళ్ళు ఎక్కువవుతున్నాయి పెళ్లయిన ఆర్నేళ్ళకే వేరు కాపురం పెట్టి, అత్త మామలు రాకుండా సూటి పోటి మాటలు అంటూ దూరం పెడుతున్న వనితల అతి ప్రవర్తన వల్ల కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోయింది. వృద్ధాప్యంలో కొడుకు కన్నా ఇంటి ముందు శునకం పెంచుకోవడం బెటర్ అనే మైండ్ సెట్ లో ఓల్డ్ ఏజ్ పేరెంట్స్ ఉంటున్నారు. పొరపాటున ఆడపిల్లల కన్నా తల్లి దండ్రులు కూడా అటు అల్లున్ని పంచన చేరలేక చేరినా కూడా అక్కడ అడ్జెస్ట్ కాలేక మానసిక వేదనతో కుమిలి పోతున్నారు. ఇక ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు ఉన్న ఇంట్లో పేరెంట్స్ బాధ వర్ణనాతీతం ఆస్తుల పంచాయతీలు ఒక వైపు ఆదరణ లేక "వృద్ధ పక్షులు" ఒకరికి ఒకరై ఓదార్చుకుంటు దేవుడు ఎప్పుడు తీసుకు వెళ్తాడా? అని ఎదిరి చూస్తున్నారు! పదేళ్లు ఎత్తుకొని కాలికి ముల్లు అంటకుండా పెంచిన పిల్లలు సంపాదన పరులు అయ్యాకా తల్లి దండ్రులకు మంచి చెప్పులు కూడా కొనివ్వని దౌర్భాగ్య పరిస్థితి నేడు కనబడుతుంది.! నాలుగు రోజులు పెద్ద కొడుకు నాలుగు రోజులు బిడ్డ దగ్గర ఉంటే వాళ్లకేం తోడి పెడుతున్నారని కొడుకు – కోడళ్ళ వేధింపులతో ఒంటరి జీవనంలో ఇమడలేక అటు పిల్లల ఆదరణ కోల్పోయి కళ్ళ వెంట ధారగా కన్నీళ్లు కారుస్తూ ఎవరూ ముందు పోయినా మరొకరికి కష్టం అని "భార్యభర్తలు" ఒకరికొకరం ఉన్నామని ధైర్యం చెప్పుకుంటూ జీవనం వెళ్ళ బోస్తున్నారు.! చాలా మంది అత్తమామలు కొడుకు కోడలు నుండి ఆదరణ – ఆప్యాయతను కోరుకుంటారు. చాలా సందర్భాల్లో వాళ్లకు అది దూరం అవుతుంది. మన ఆధునిక సమాజంలో అత్త మామలు అడ్జెస్ట్ కాలేక పోతున్నారు. ఇదీ చాదస్తం అనే కన్నా "ప్రేమ" ఎక్కువవడం అంటే కరెక్ట్! భారతదేశంలోని కొంతమంది కోడల్లు ఎదుర్కొంటున్న మానసిక, ఆర్థిక సమస్యలు దీని వల్లే తలెత్తుతున్నాయి. అత్త పెత్తనం కోడలు సహించదు. తన కోడలు తన చెప్పు చేతల్లో ఉండాలని కోరుకుంటున్న తల్లి తన కూతురు మాత్రం "స్వేచ్ఛ" లేదు అని ఆరాట పడుతుంది. మహిళల్లో ఈ ద్వంద వైఖరి వల్లే కోడళ్ళు శాడిస్ట్ లుగా తయారవుతున్నారు. అత్తమామలతో జీవించడం వాళ్లకు పెద్ద సవాళ్లుగా అనిపిస్తుంది. ఈ తప్పుడు భావాలు అనాదిగా ఉంటూనే ఉన్నాయి. "కోడలు బిడ్డ కాదు అల్లుడు కొడుకు కాదు" అనే మైండ్ సెట్ ఇంకా వందేళ్లు అయినా మారేట్టు లేదు! అత్తగారు – కోడలు మధ్య సంబంధం నిజానికి అందంగా ఉండాలి కానీ తరచుగా వారి మధ్య ఘర్షణ వాతావరణం, ఆధిపత్య పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఈ తప్పుడు భావాలు ఇద్దరి మధ్య మంచితనాన్ని నాశనం చేస్తున్నాయి. బహుశా అత్తమామల జోక్యం కొడుకు పై పెత్తనం వల్ల తాను "స్వాతంత్ర్యం" కోల్పోతున్నాననే అభద్రత భావం లో కోడలు ఉంటుంది. ఆ భయాలను ఆమె తల్లి దండ్రులు ఎక్కువ చేయడం వల్ల ఇంట్లో అశాంతి ఎక్కువవుతుంది. తన కుమార్తె తన అత్తమామలతో సుఖంగా జీవించాలని కోరుకునే తల్లి దండ్రులు ఉంటే ఇలాంటి అపశృతులు రావు. కూతురికి ఒక న్యాయం కోడలికి ఒక న్యాయం ఉండాలని కోరుకోవడం వల్లే ఈ అశాంతి!! ఒక కోడలు మరియు ఆమె అత్తగారి మధ్య ఏర్పడే సమస్యలు 'పోటీ' పడుతుంటాయి! ఇది వివాహ వ్యవస్థలో చాలా సమస్యలను కలిగిస్తుంది! తల్లి మరియు భార్య ఇద్దరి మధ్య కొడుకు నలిగి పోతాడు. తల్లి కన్నా పెళ్ళమే బెల్లం అనుకున్న మరుక్షణం కొడుకు ఇంటి వైపు తల్లి చూడదు!! అటు తల్లి ఇటు పెళ్ళాం మధ్య మానసిక వేదనకు గురయ్యే పుత్ర "రత్నాలు" కూడా కోకొల్లలు!! ఈ ఇంటికి నేను మొదటి కోడలును అనే ఇగో తల్లిలో బలంగా ఉంటుంది. 35 సంవత్సరాలకు క్రితం ఈ ఇంటి పరువును నిలబెట్టాను అలా నువ్వు అణిగి మణిగి ఉండాలని అత్తా కోరుకోవడంలో తప్పు లేదు కానీ ఆనాటి అత్తలు వేరు ఈ నాటి కోడళ్ళు వేరు! ఆనాటి అత్తలకు కావాల్సిన అస్తి ఉండేది దానికి చూసుకోవడానికి కోడలుకు ఇంటి బాధ్యత అప్పగించేది. అయిన ఆనాటి అత్త కోడళ్ళు మధ్య కూడా అభిప్రాయ బేధాలు ఉండేవి ఇంటి నిండా పనిమనుషులు ఉన్నారు కాబట్టి ఇంటి గుట్టు బయట పడలేదు. ఇప్పుడు అలా కాదు కోడళ్ళు సంపాదన పరులు అయ్యారు. అత్త కొంగు పట్టుకు తిరగాలి అంటే ఏ కోడలు ముందుకు రాదు! ఇప్పుడు కట్నా కానుకల కన్నా స్వేచ్ఛ జీవితం కోరుకుంటున్న ఈ తరం జంటల వల్ల మానవ సంబంధాలు ఆప్యాయతలు గంగలో కలిసి పోయాయి. మనవలతో అడుకొనివ్వని కోడళ్ళు ఆతి గారాబం చేయవద్దని చెప్పే కొడుకుల వల్ల తాత మనవలు ఆత్మీయత మసి బారి పోయింది! కొత్తగా పెళ్లయిన వధువులు తమకు ఇష్టమైన దుస్తులను ధరించడానికి, లేదా వారి తల్లిదండ్రులను ఎప్పుడు తన దగ్గరకు వచ్చి పోతుండాలి అని కోరుకుంటుంది తప్పా అత్తా మామలను ఆదరించాలని అనుకోక పోవడం వల్లే అత్త కోడళ్ళ మధ్య బాగా గ్యాప్ పెరిగిపోతుంది! ఒక వేళ కొడుకు ఇంటికి వెళితే ఆలస్యంగా నిద్ర లేచిన కోడలు చెప్పులు వేసుకొని ఇంట్లో తిరిగే కోడలు పూజలు పునస్కారాలు లేకుండా స్నానం ఆచరించకుండానే వంటింట్లో దోసెలు వేసే కోడళ్ళ "పనితీరు" వంట బట్టలేక ఏదైనా మాట అత్త అంటే తాను స్వేచ్ఛలేని పంజరంలో చిలుకను అయ్యాయని ఏడుస్తూ బెడ్ రూం లో అలక పాన్పు ఎక్కుతున్న సుందరాంగి మాటలు విని తల్లిపై కోపగిస్తున్న కొడుకుల ప్రవర్తన వల్ల కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోతుంది!! అత్తమామలు కొడుకు ఇంటికి వస్తె హై–సెక్యూరిటీ జైలులో బంధించి నట్టు కోడలు ఫీలు అవుతుంది. అత్త 'నియమాలు' కొడలుకు నచ్చవు. కోడలు తీరు అత్తకు నచ్చదు. పిల్లల యొక్క ఏకైక బాధ్యత ఎలా కోడలు తీసుకుంటుందో అత్తమామలతో కలిసి జీవించడం కూడా బాధ్యత అనుకునే కోడళ్ళు ఈ కాలంలో చాలా తక్కువ! వృద్ధ అత్తమామలతో కలిసి జీవించడం ప్రతి కోడలికి ఎంతో విజ్ఞాన దాయకం. ఎందుకంటే వారి ప్రతి చిన్న విషయం పట్ల శ్రద్ధ వహించడం వాళ్ళు చేస్తారు. తెలివైన కోడలు అయితే అత్తా మామలతో ప్రేమగా ఉంటే సగం పనిభారం తగ్గినట్టే! అత్త గారే వంట చేస్తుంది మామ గారే పిల్లలను బడికి పంపే బాధ్యత తీసుకుంటారు. కానీ వంటింట్లో ఏదో "దోచుకుపోతుంది" అని భయపడి కిచెన్లోకి రానివ్వని కోడళ్ళు. కోడలు ఇంట్లో సమకూర్చిన ప్రతి వస్తువు తన కూతురు ఇంట్లో ఉండాలని అనుకునే అత్తల వల్ల ఈ గ్యాప్ ఎక్కువవుతూనే ఉంది !భారతదేశంలో పవిత్రమైన కర్తవ్యంగా అత్త కోడళ్ళు ఉండాలి. కానీ ఈ తరం కోడళ్ళలో మార్పు వస్తేనే కుటుంబ వ్యవస్థ మళ్ళీ చిగురిస్తుంది.

## మాదిగల జనసభ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**

హైదారాబాద్ లోని రెవెన్యూ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు, తొలి యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి అధ్యక్షతన మాదిగల జనసభ పోస్టర్లను ఆవిష్కరించినారు.పిడమర్తి.రవి మాట్లాడుతూ మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జూన్ 7 నుంచి జరుగుతున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని మాదిగ జే.ఏ.సి. మరియు అనుబంధ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులను కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వక్కలగడ్డ.చంద్రశేఖర్, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డే.యాదయ్య, డా.బి.ఆర్.అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జెల్లి. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన బి.సి బాయ్స్ భవనం

**-తక్షణమే నూతన భవనం ఏర్పాటు చేయాలి**

**పి డి.ఎస్.యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్**





తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో సత్తుపల్లి కేంద్రం గా శిథిలావస్థలో ఉన్న బి సి బాయ్స్ వాసతిగృహన్ని భవనాన్ని పి. డి. ఎస్. యూ సత్తుపల్లి పల్లి కమిటీ బృందం సందర్శించినట్లు ప్రగతిశిల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి కేంద్రం లో ఉన్న వసతి గృహాల్లో పేరుకుపోయిన సమస్యలు విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం కుడా ఆహ్వాన పలుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దానికి నిదర్శనమే సత్తుపల్లి నియోజకవర్గం లోని వెనుకబడిన బాయ్స్ వసతి గృహం భవనం శిథిలావస్థకు చేరడం మరియు జె. వి. అర్ గ్రౌండ్ లొని జె. వి. అర్ బాలికల వసతి భవనానికి చుట్టూ ప్రహరీ లేకపోవడమే నిదర్శనం అన్నారు.సత్తుపల్లి కేంద్రం గా ఉన్న బిసి.బాయ్స్ వసతి గృహం బిల్డింగ్ శిథిలావస్థకు చేరడం వలన కిటికీలు, తలుపులు, బాత్ రూమ్ లు ఫ్యాన్స్, మరమత్తులు చేయక విద్యార్థులు అనేక సంవత్సరా లుగా తీవ్ర అవస్థలు పడ్డారని,ఆ భవనం శిథిలావస్థకు చేరడంతో వర్షం వస్తే ఆ బిల్డింగ్ కురుస్తున్న పరిస్థితి ఉందని,అలాగే ఎప్పుడు ఆ బిల్డింగ్ కూలిపోతుందో అని విద్యార్థులు భయం భయంగా ఆ భవనం లో నివసిస్తున్న పరిస్థితి ఉందని ఈ సమస్య ల పై విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాలు అనేక మార్లు జిల్లా అధికారులకు గత నియోజకవర్గ ఎమ్మెల్యేలకు తెలియజేసిన కుడా సమస్యలు పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు వసతి గృహాల్లో కిటికీలు, తలుపులు, బాత్ రూమ్ లు ఫ్యాన్స్, మరమత్తులు చేయక విద్యార్థులు గత బి. అర్. ఎస్ ప్రభుత్వ హయాంలో తీవ్ర అవస్థలు పడ్డారాని మరి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రాష్ట్ర వ్యాప్తంగా వసతి గృహాలలు నూతన భవనాలు ఏర్పాటు చేస్తుందా? అని కాంగ్రెస్ ప్రభుత్వన్ని వారు ప్రశ్నించారు.అంతే కాదు గత ప్రభుత్వ పరిపాలన లో వసతి గృహ విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయక పోవడం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందా లేదని? ఇ ప్రభుత్వం అయినా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించగలరా! అన్నారు. సంక్షేమ వసతి గృహ సమస్యలు విద్యార్థులు గృహాల్లోకి రాకముందే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ కాంగ్రెస్ పరిపాలన లో చేయకుండా ప్రభుత్వం వసతి గృహల సమస్య లు పరిష్కరించాలని,అలాగే జిల్లా లో బి. సి. వసతి గృహలకు నూతన భవనం ఏర్పాటు చేయాలని లేనియెడల పి. డి. ఎస్. యూ సత్తుపల్లి కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని జిల్లా అధికారులను మరియు నియోజకవర్గం ఎమ్మెల్యేల ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ డివిజన్ అధ్యక్షులు నవీన్,నాయకులు వినోద్, నరేందర్,మునఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుపేరునా ధన్యవాదలు

**-ఆర్ఆర్ఆర్ విజయానికి తోడ్పాటునందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు**

**-పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి 4.67లక్షల పై చిలుకు ఓట్ల మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,



రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సారధ్యంలో ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య పర్యవేక్షణలో శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేసి ఇంతటి భారీ విజయానికి కారకులైన ఎమ్మెల్యేలకు, జిల్లా పరిషత్ చైర్మన్లకు, వైస్ చైర్మన్లకు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లకు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు, కార్పొరేటర్లకు, వార్డు కౌన్సిలర్లకు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లకు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లకు, ఇతర ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే రామసహాయం రఘురాం రెడ్డిని బలపరిచి ఆయన విజయంలో భాగస్వామ్యులైన సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ, తెలుగుదేశం, టీజేఎస్ పార్టీల ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులకు, ఆ పార్టీ ముఖ్య నాయకులకు ధన్యవాదలు తెలిపారు. అలాగే తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన ఆర్ఆర్ఆర్ ఎన్నికల ప్రచారాన్ని యావత్తు ప్రజానీకానికి తెలిసేలా కృషి చేసిన పాత్రికేయ మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు రోజుల్లోనూ వారందరి తోడ్పాటు కాంగ్రెస్ పార్టీకి ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు ఆ ప్రకటనలో దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# సత్తుపల్లి కాంగ్రెస్ ఆఫీసులో ప్రెస్ మీట్

**-ప్రెస్ మీట్ నిర్వహించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :** సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి సుమారు 4 లక్షలు ఓట్లు తో భారీ విజయం తో గెలిసిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం మరియు ఖమ్మం జిల్లా ప్రజలకు పత్రిక సమావేశం లో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశం లో ఎమ్మెల్యే దయానంద్ మాట్లాడుతూ ముందుగా కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షం ఐనా సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు కు ధన్యవాదములు తెలిపారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించటం వల్ల ఈ విజయం సాధ్యం అయ్యింది. కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరి కృతజ్ఞతలు. కాంగ్రెస్ శ్రేణులు కష్టం మరువలేనిది అని తెలిపారు. ఆనాడు అసెంబ్లీ ఎన్నికలు సమయం లో ఇటువంటి ప్రశాంత వాతావరణం లేదు. ఆనాడు బిఆర్ఎస్ పార్టీ అవినీతి సొమ్ము తో అనేక ప్రలోబాలతో, భయభ్రాంతులకు గురి చేసారో మీ అందరికి తెలుసు. ఐనా కానీ సత్తుపల్లి నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల్లో 20,000 మెజారిటీ అందించారు.తెలంగాణ రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వం ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా లో, రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి చూసి ఈనాడు ప్రజలు ఖమ్మం జిల్లా లో మరియు సత్తుపల్లి నియోజకవర్గం లో 70,000 మెజారిటీ అందించారు అని తెలిపారు. దయానంద్ మాట్లాడుతూ గెలిచిన నాటి నుండి నిత్యం ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తు వస్తున్నాము.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు కానీ, కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటూ పార్టీ కీ ద్రోహం చేసిన వారిని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో దగ్గరకు రాకుండా చేసాము. గత పాలకులు హయాంలో సత్తుపల్లి నియోజకవర్గం లో వున్న మాఫియా ని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదు అని తెలియజేసారు.కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు ను కాపాడుకుంటాం అని తెలిపారు.త్వరలో జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు ఆశీర్వదించాలి అని కోరారు.సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్స్,సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ నాయకులు, సిపిఎం నాయకులు, కాంగ్రెస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

**-ఎంపీఓ నారాయణ**



**తరంగాలు-ఉప్పునుంతల**

చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఉప్పునుంతల మండల్ ఎంపీ ఓ నారాయణ అన్నారు. బుధవారం మండల్ పరిధిలోని వెల్టూర్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటు పడాలని అన్నారు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కార్యక్రమంలో మాట్లాడుతూ చెట్లను పెంచడం వల్ల వర్షాలు సమయంలో పడి పంటలు సమృద్ధిగా పండుతాయి అన్నారు పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## వరుణ యాగంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తరంగాలు-తలకొండపల్లి**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి వరుణ యాగంలో పాల్గొన్నారు అనంతరం స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గంలో పాటు అన్ని గ్రామాలలో వర్షాలు పడి పంటలు పండాలని వారు వరుణ యాగంలో పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## నీట్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థిని

**తరంగాలు-వెల్దండ**



వెల్దండ మండల కేంద్రానికి చెందిన కూన మనస్వి నీటి ఫలితాలలో సత్తా చాటింది. విడుదలైన ఫలితాలలో 601 మార్కులు సాధించి సత్తా చాటింది మండల కేంద్రానికి చెందిన కూన శ్రీనివాసులు పద్మ దంపతుల కుమార్తె దేశ స్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు మనస్వి నీ అభినందించారు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.

# వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్రికా సమావేశం

**-సమావేశం నిర్వహించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా :** 18 వ లోక్ సభ ఎన్నికలలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి ని భారీ మెజారిటీతో విజయాన్ని అందించినా వైరా నియోజకవర్గ ప్రజలకు కష్టపడిన ప్రతిఒక్క కార్యకర్తకు, నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో జరిగిన 18వ లోక్ సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఖమ్మం లోక్సభ స్థానంకు ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని 04 లక్షల 60 వేల పై చిలుకు మెజార్టీతో భారీ విజయాన్ని అందించిన ప్రజలకు అదేవిధంగా ప్రతిఒక్క కార్యకర్తకు నాయకులు కష్టపడి పనిచేసి విజయానికి దోహదపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా



ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. వైరా నియోజకవర్గ నుంచి గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో నాకు 36 వేల మెజార్టీ ఇచ్చి అసెంబ్లీకి పంపించారు దానికి రెండింతలు వైరా నియోజకవర్గ నుంచి శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి కి ఓట్లు వేసి భారీ విజయనందించిన వైరా నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్న మీ రుణం తీర్చుకోవడానికి నాకు ఒక అవకాశం ఇచ్చారు మరల రామ సహాయం రఘురాం రెడ్డి కి ఓట్లు వేసి నా బాధ్యతను పెంచినారు తద్వారా కేంద్రాల నుంచి రామసహాయం రఘురాం రెడ్డి ద్వారా మన నియోజకవర్గానికి అభివృద్ధి కొరకు నిధులు తీసుకొచ్చి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు.కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కట్ల రంగారావు, గుత్తా వెంకటేశ్వరరావు, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మండల బీసీ సెల్ అధ్యక్షులు చెప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఆది ఆనందరావు, పల్లపు కొండలు, పణిత శీను, వాడపల్లి రామారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఐ.వి.ఎస్ నాగేశ్వరరావు, మేడూరి రామారావు, కట్ల నాగరాజు, షేక్ సైదా, నర్వనేని అశోక్, మోరంపూడి బాబు, నాగనబోయిన కృష్ణ, శీలం నాగిరెడ్డి, ధరావత్ శంకర్ నాయక్, తోటకూర గోపి, తోటకూర వీరబాబు, పఠాన్ జానీ, పువ్వాళ్ళ రాము, షేక్ అఫ్జల్, గాలం రామారావు, వెంగలి కృష్ణ, మోరంపూడి మధు, శ్రీకాకుళం శ్రీరంగం, రాచర్ల శ్రీను, శ్రీను, కొదురుపాక శ్రీహరి, శ్రీను, నారాయణ, తేజావత్ స్వామి, వీరన్న, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల బిజెపి నాయకులు సంబరాలు



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు న్యూస్ :**
లోక్ సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం పట్ల బిజెపి సీనియర్ నాయకులు బుధవారం తహసీల్ చౌరస్తా లో టాపసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో ఘనవిజయం సాధించిందని పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించిన%శీ%దుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజు , మాజీ కౌన్సిలర్ సిపెల్లి రవీందర్, లింగాంపెట శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, చీటీ శేఖర్ రావు, టకుర్ కిషోర్ సింగ్, నరేందుల శ్రీనివాస్, అంకర్ సుధాకర్,బషెట్టి ప్రభాకర్, బదే శంకర్, మదిషెట్టి మల్లేశం, నల్ల నారాయణ రెడ్డి,కస్తూరి లక్ష్మ రెడ్డి, బలేటి శ్రీనివాస్, దుబ్బాక రమేష్, బాషెట్టి దుబ్బరజం, ఎడమల వెంకట్ రెడ్డి, బోందుకురి శ్రీనివాస్, కృష్ణ చారి, కొత్తాకొండ బాలన్న, రత్నాకర్,బిట్టు, శేఖర్, గడ్డల సుఘునకర్, తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో క్యాన్సర్ కు అరుదైన చికిత్స

**క్యాన్సర్ స్పెషలిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ కు అరుదైన చికిత్స చేసినట్లు ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏడాది బాబుకు చేసిన అరుదైన చికిత్స గురించి వివరించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన షేక్ అబ్దుల్ ఇషాక్ అనే ఏడాది బాబుకి కడుపు నొప్పి, బరువు పెరగకపోవడం, విరేచనం కాకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది




పడుతుండడంతో అతని తల్లిదండ్రులు పలు హాస్పిటల్లకు తిరిగి చివరకు తమ వద్దకు వచ్చారన్నారు. బాబుకు పరీక్షలు నిర్వహించగా కడుపులో 2.5 కేజీల కణితి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీనితో బయాప్సి చేయగా క్యాన్సర్ అని తేలిందిన్నారు. కాంప్ర హెన్సివ్ క్యాన్సర్ కేర్ విత్ పర్సనలైజ్డ్ ట్రీట్మెంట్ లో భాగంగా కీమో థెరపీ చేసి కణితి ని కరిగించి అడ్వాన్స్ టెక్నాలజీ సహాయంతో బ్లాడర్ వాల్ తో కణితి ని రిమూవ్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా యూరిన్, మోషన్ కెళ్లే నరాలను ప్రిజర్వ్ చేసి సర్జరీ చేయడంతో రోగి కొలుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో నే డిస్చార్జి చేశామన్నారు. ఇప్పుడు బాబు నార్మల్ గానే యూరిన్ కెళ్తున్నాడని ,ఇబ్బంది లేదని తెలిపారు. ఎటువంట క్యాన్సర్ కైనా యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ లో వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. ముందుగా నే క్యాన్సర్ ను గుర్తించడం ద్వారా అడ్వాన్స్ టెక్నాలజీ వైద్యం ద్వారా తగ్గించవచ్చని తెలిపారు. ఉన్నతమైన వైద్యం ఇప్పుడు తమ హాస్పిటల్ లో అందుతోందన్నారు. ఈ సమావేశంలో రోగి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జగిత్యాల సి ఐ వేణుగోపాల్.**

**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు**



జగిత్యాల పట్టణం పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల సిఐ వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు సీఐ వేణుగోపాల్ ఓ వ్యక్తి ఫోటో ను పత్రికలకు విడుదల చేసారు. సదరు వ్యక్తి జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ తాళం వేసి వున్న ఇళ్లనే టార్గెట్ గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న వేణుగోపాల్ వెల్లడించారు. విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెల్లుచున్నాడని, జగిత్యాల పట్టణ ప్రజలు జాగ్రత్తగా ఉంటు పై దొంగను గమనించిన వెంటనే సబ్ ఇన్స్పెక్టర్ - ఏ. నరేష్ -8712573707,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ - ఎస్. వేణుగోపాల్ 8712656505 సమాచారం అందించాలని సూచించారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎమ్మెల్యేలు



**వలిగొండ తరంగాలు ప్రతినిధి యాదాద్రి**
సీఎం రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు.. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో పాటు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు మాజీ శాసనసభ్యులు జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేసినందుకు ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారితో పాటు మిగతా ఎమ్మెల్యేలను జనగాం జిల్లా అధ్యక్షుడిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

# పర్యావరణ దినోత్సవ సందర్భంగా చెట్ల పంపిణీ



**తరంగాలు న్యూస్ :కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మక్దూం నగర్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఈరోజు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ చేతుల మీదుగా చెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కొలుకుల జైహింద్, సీనియర్ నాయకులు హజరత్ అలీ, విట్టల్ ముదిరాజ్, యాదగిరి, మనోజ్, గణేష్, సులేమాన్, విగ్నేష్ ,గోరేమియా, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1ప్రిలిమినరీ పరీక్ష ప్రకడ్బందీగా నిర్వహించాలి






**-జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**




**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు**
ఈ నెల 9 న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా , కమీషన్ నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం రోజున చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్, పరిశీలకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 22 కేంద్రాల్లో 7692 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష హాలులోకి ఉదయం 9.00 గంటలకు నిశిత పరిశీలన చేస్తూ కేంద్రం లోకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు మెయిన్ ద్వారం మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏ ఒక్క పొరపాటుకు తావివ్వకుండా నిర్వహించాలని, ఇన్విజిలేటర్, చీఫ్ సూపరింటెండెంట్, పరిశీలకులు సంయుక్తంగా వారికి కేటాయించిన విధులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నియమ నిబంధనల మేరకు నిర్వహించాలని అన్నారు. అభ్యర్థులు చేయదగినవి, చేయకూడనివి అంశాల బ్యానర్లు ప్రతీ కేంద్రంలో ఏర్పాటుచేయాలని అన్నారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. కమీషన్ నిబంధనలో పేర్కొన్న గాడ్జెస్ లను కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. అభ్యర్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల సౌకర్యం కోసం ముందస్తు సమయానికి బస్సు లు నడిచేవిదంగా ఏర్పాట్లు ఆర్టీసీ చేస్తుందని, పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో మెడికల్ టీమ్ లు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు తదితర సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్ణీత సమయాల్లో క్వశ్చన్ పేపర్, ఓ.ఎం.ఆర్. షీట్లు పంపిణీ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి ఏ వాహనాలను అనుమతించకూడదని, బయట పార్కింగ్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 విధించడం, బందోబస్తు ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. సెల్ ఫోన్స్, గాడ్జెస్ అనుమతించబోమని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వినోద్ కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ వేణు గోపాల్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వంభర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్ లైన్ లోనే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలి.

**ప్రభుత్వం నిర్ణయం పట్ల ఉపాధ్యాయుల హర్షం**

**జగిత్యాల తరంగాలు న్యూస్ :**
ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీల ప్రక్రియకు తెలంగాణ విద్యాశాఖ జూన్ 7నుండి జూన్ 20 వరకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ నిర్వహించాలని కమీషనర్ కు మౌఖిక ఆదేశాలిచ్చిన ప్రజా పాలన ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ ,ప్రధాన కార్యదర్శి సర్వ సతీశ్,కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్ సంయుక్తంగా బుధవారం పత్రిక ప్రకటన విడుదలలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎదురు



చూస్తున్నరని ప్రభుత్వం యుద్ధప్రాతిపాదికన బదిలీలు, పదోన్నతులు ప్రక్రియను చేపడుతుండడంతో ఉపాధ్యాయులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని బదిలీలు పదోన్నతులు ఆఫ్ లైన్ లో నిర్వహించాలని గతంలో జిల్లాలు పెద్దవిగా ఉండడం కారణంగా ఆన్లైన్ విధానంలో బదిలీలు జరిపారని కానీ వాస్తవ రూపం లోకి వచ్చేసరికి ఆన్లైన్ విధానం విఫలం అయిందని తెలిపారు. ఇప్పుడు జిల్లాల విస్తీర్ణం చాలా తగ్గినదని, ఒక 2018 వారు తప్పితే మిగిలిన వారు అందరూ లాంగ్ స్టాండింగ్ వారే. ఈ నేపథ్యంలో దాదాపు తొంబై శాతం వారు అన్ని పాఠశాలలను ఆన్లైన్ లో ఎన్నుకోవడం అత్యంత క్లిష్టమైన అంశంగా మారుతుందని,గతంలో చాలా మంది ఉపాధ్యాయులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై సరైన అవగాహన లేక ఆన్లైన్ లో జరిగిన పొరపాటుల వల్ల బదిలీలు, పదోన్నతుల లోవారు అనుకున్న చోటకు బదులుగా వేరే స్థానంకు బదిలీ అయి మనోవేదనతో విధులు నిర్వహిస్తున్నారని అలాగే స్పౌజ్ బదిలీల్లో కూడా ఆన్లైన్ విధానంలో అనేక అనుమానాలకు,అవకతవకలకు అవకాశం ఉందని అన్నారు. ఇది గతంలో చూశామని ఉపాధ్యాయులందరికి న్యాయం జరగాలన్నా ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నిర్వహించిన విధంగా ఆఫ్ లైన్ లో పారదర్శకంగా బదిలీలు,పదోన్నతులు నిర్వహించేలా చూడాలన్నారు.

MOVIES TIME

గురువారం 06, జూన్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper



# అలాంటివి నెగిటివ్‌గా తీసుకోను..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రీ ఎంట్రీ కోసం అభిమానులంతా ఈగర్ గా ఎదుచూస్తున్నారు. ప్రస్తుతం సినిమాలకు గ్యాప్ ఇచ్చిన సామ్ త్వరలోనే సాలిడ్ ఎంట్రీ ఇవ్వనుందని తెలుస్తోంది. తెలుగులో ఖుషి సినిమా తర్వాత సమంత సినిమాలకు గ్యాప్ ఇచ్చింది మాయోసైటిస్ తో బాధపడుతున్న తాను మరింత స్ట్రాంగ్ అయ్యేందుకు. మెంటల్ గా స్ట్రాంగ్ అయ్యేందుకు ఏడాది గ్యాప్ తీసుకుంటున్నా అని సామ్ అనౌన్స్ చేసింది. ఇక సినిమాలకు గ్యాప్ ఇచ్చిన దగ్గర నుంచి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.రెగ్యులర్ గా తన వెకేషన్స్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఛాన్స్ దొరికినప్పుడల్లా లైఫ్ కొటేషన్స్ కూడా షేర్ చేస్తుంది ఈ ముద్దుగుమ ఇక ఇప్పుడు సామ్ రీఎంట్రీకి రెడీ అవుతుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసింది. ఇటీవలే సామ్ పుట్టిన రోజు సందర్భంగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఇదిలా ఉంటే తాజాగా సమంత చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇటీవలే ఐఎండీబీ విడుదల చేసిన 'టాప్ 100 మోస్ట్ వ్యూడ్ ఇండియన్ స్టార్స్' సామ్ స్థానం సంపాదించుకుంది. ఈ లిస్ట్ లో సమంత 13వ స్థానంలో నిలిచింది. దీని గురించి ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ. పోటీ అనేది ఎప్పుడూ ఉంటుంది. మంచి పోటీ వల్ల మన ఆలోచన శక్తి పెరుగుతుంది. ప్రతి రంగంలోనూ పోటీ ఉంటుంది. ఇతరులతో పోటీ పడటం అనేది సహజం. నేను పక్కవారి నుంచి ఎప్పుడు ఇన్‌స్పైర్ అవుతుంటా అని సామ్ తెలిపింది. పక్కవారి విజయం చూసి నేను ఇంకా కష్టపడి పనిచేయాలి అని అనుకుంటాను. నేనెప్పుడూ నేనెప్పుడూ పోటీని నెగెటివ్‌గా చూడను. నాకు 13వ స్థానం రావడం చాలా ఆనందంగా ఉంది. నా కష్టానికి దక్కిన ఫలితం ఇది. నాకు ఇప్పుడే సినిమాలు స్టార్ట్ చేసినట్టు ఉంది. ఇన్ని ఏళ్లు గడిచాయంటే ఆశ్చర్యంగా ఉంది. మంచి మంచి సినిమా ఛాన్స్ లువస్తున్నాయి . మరింత కష్టపడి పని చేస్తా అని సమంత చెప్పుకొచ్చింది. సామ్ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సత్యభామ ప్రమోషన్స్..

## ప్రిన్సెస్‌లా కాజల్ అగర్వాల్ మెరుపులు

అందం, అభినయంతో ఆకట్టుకుంటూ ఓ వైపు గ్లామరస్ పాత్రల్లో నటిస్తూనే.. మరోవైపు పర్‌ఫార్మెన్స్ రోల్స్ చేస్తూ కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది టాలీవుడ్ కలువ కండ్ల సుందరి కాజల్ అగర్వాల్ ఈ భామ టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ సత్యభామ . 60గా వస్తోన్న ఈ మూవీని సుమన్ చిక్కాలా డైరెక్ట్ చేస్తున్నాడు సత్యభామ జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది కాజల్ టీం. మీడియాతో ముఖాముఖి సందర్భంగా కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ప్రిన్సెస్‌లా మెరిసిపోతున్న కాజల్ అగర్వాల్ నయా లుక్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి ఇటీవలే రిలీజ్ డేట్ ఫైనల్ చేస్తూ లాంఛ్ చేసిన కొత్త పోస్టర్‌లో స్టైలిష్ కాప్ అవతార్‌లో యాక్షన్ మోడ్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది కాజల్. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని ఆరమ్ ఆర్ట్స్ బ్యానర్‌పై బాబీ టిక్కా నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీలో ప్రకాశ్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్, రవి వర్మ, అంకిత్ కొయ్య, సంపద ఎన్, ప్రజ్వల్ ఎడ్మ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. సత్యభామలో భయంతో పరిచయం లేని పోలీసాఫీసర్‌గా కనిపించబోతుందని ఇప్పటివరకు లాంఛ్ చేసిన గ్లింప్స్, టీజర్‌చెబుతున్నాయి.






## కల్కి ట్రైలర్ జూన్ 10న విడుదల

### ఆసక్తి పెంచుతున్న మూవీ ప్రమోషన్స్

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ట్రెండ్ అవుతున్నాయి. వాటితో పాటు 'కల్కి' హ్యాష్ ట్యాగ్ కూడా ఎక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. దీనికి కారణం సినీప్రియులను ఖుష్ చేస్తూ.. 'కల్కి 2898 ఏడీ' చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకోవడమే. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఓ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకుంది మూవీ యూనిట్. ఈ సినిమా ట్రైలర్ జూన్ 10న విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. ఇప్పటికే విడుదలైన దీని టీజర్, ప్రత్యేక వీడియోలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇప్పుడు ట్రైలర్ వాటిని రెట్టింపు చేయడం ఖాయమని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ట్రైలర్‌ను థియేటర్‌లో ప్రదర్శించనున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఏపీలో ఎక్కువ థియేటర్‌లలో దీన్ని ప్రదర్శించాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. దీంతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీ స్థాయిలో దీన్ని నిర్వహించాలని ఎ÷-లాన్ చేస్తున్నారని సమాచారం. అది కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు కల్కి టీమ్ ప్రమోషన్ జోరు పెంచింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు ఈ సినిమాలోని బుజ్జి, భైరవాల గిఫ్ట్‌లను పంపుతోంది. ఇప్పటికే రామ్ చరణ్, మహేశ్‌బాబు కుమార్తెలు ఈ బహుమతి అందుకోగా.. తాజాగా స్టార్ హీరో యశ్ పిల్లలు కూడా బుజ్జి-భైరవ స్టికర్లు అందుకున్నారు. త్వరలోనే మరికొంతమంది ఈ బహుమతులు అందుకోనున్నారు. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో టీమ్ యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## కాంతారాలో మెప్పించిన సప్తమి గౌడ

### వాక్సిన్ వార్‌లో కీలక భూమిక



కన్నడ నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటించిన 'కాంతారా' ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఒక్క కన్నడంలోనే కాకుండా, ఆ సినిమా తెలుగుతో పాటు, మిగతా భాషల్లో సూపర్ డూపర్ హిట్ అయింది. అందులో రిషబ్ శెట్టి సరసన సప్తమి గౌడ అనే ఆమె కథానాయకురాలిగా నటించింది. రిషబ్ శెట్టి తో పాటు, సప్తమి గౌడకి కూడా మంచి పేరు వచ్చింది ఆ సినిమాలో. ఒక పల్లెటూరి అమ్మాయిగా, తరువాత ఫారెస్ట్ గార్డు గా సెలక్టు అయి, తన ఊరి వాళ్ళకి వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చినప్పుడు, ఎటువంటి భావోద్వేగాలు ఉంటాయి, అవన్నీ చక్కగా చేసి చూపించింది సప్తమి గౌడ. ఆ సినిమాలో రిషబ్ శెట్టికి జోడీగా నటించిన సప్తమి గౌడకి అది రెండో సినిమా. అంతకుముందు ఆమె 'పాప్ కార్న్ మంకీ టైగర్' అనే సినిమా మాత్రం చేసింది. రెండో సినిమా అయినా ఎంతో అనుభవం వున్న నటిలా చాలా చక్కని నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది సప్తమి గౌడ. 'కాంతారా' తరువాత సప్తమి గౌడ 'వాక్సిన్ వార్' అనే సినిమాలో నటించింది. ఇది దక్షిణాది భాషలతో పాటు, హిందీలో కూడా నిర్మించారు, అక్కడ కూడా విడుదల చేశారు. ఇది ఒక వైద్య వృత్తికి సంబందించిన సినిమా. ఇందులో కోవిడ్ వ్యాధి వచ్చినప్పుడు ఆ వ్యాధి నివారణ కోసం శాత్రవేత్తలు ఎలా వ్యాధిని కనిపెట్టారు, వారికి కలిగిన అవరోధాలు, ఇంకా అటువంటి విషయాలతో ఈ సినిమా నిర్మించారు. వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాకి దర్శకుడు. ఈ సంవత్సరం ఆమె సినిమా 'యువ' కూడా విడుదలైంది. మార్చి 29న విడుదలైన ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది. 'కేజీఎఫ్' , 'సలార్' లాంటి సినిమాలు నిర్మాణం చేసిన హోంబలే ఫిలిమ్స్ ఈ సినిమాకి నిర్మాతలు కావటం విశేషం. ఈ సినిమాకి విమర్శకుల దగ్గరనుండి మంచి ప్రశంశలు వచ్చాయి. ఇది ఒక యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. సప్తమి గౌడ సామాజిక మాధ్యమాల్లో ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ లో చాలా చురుకుగా ఉంటూ ఉంటుంది.



## మనమే' ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వెన్యూ ఫిక్స్

టాలీవుడ్ యువ కథానాయకుడు శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మనమే ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తుండగా.. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం జూన్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్ షురూ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మొదటగా పిఠాపురంలో జరపనున్నారనే టాక్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలు నిజం కాదని చెబుతూ మేకర్స్ కొత్త వేదికను అనౌన్స్ చేశారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుక మొదలు కానుంది. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో విక్రమ్ ఆదిత్య, సీరత్ కపూర్, ఆయేషా ఖాన్, వెన్నెల కిషోర్, రాహుల్ రవీంద్రన్, రాహుల్ రామకృష్ణ, శివ కందుకూరి, సుదర్శన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. హేషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**